వాంకిడి: శివాజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జబోరే పెంటు, నాయకులు

కౌటాల: జెండా ఆవిష్కరిస్తున్న ఆరె సంఘం మండలాధ్యక్షుడు వసంత్ రావ్

పెంచికల్‌పేట్: దరోగపల్లిలో శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

శివాజీ అడుగుజాడల్లో నడవాలి

- ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి
- ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 19 : హిందూ సనాతన ధర్మ పరిరక్షణకు పాటుపడిన వీరుడు ఛత్రపతి శివాజీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని ఎమ్మెల్యే కోవ లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. సోమవారం ఆసిఫాబాద్‌లో శివాజీ 394వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆరె సంక్షేమ సంఘం భవనం వద్ద శివాజీ విగ్రహానికి ఎమ్మెల్యే కోవ లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నియోజవర్గ ఇన్‌చార్జి శ్యాంనాయక్, ఆరె సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు జయరాం, జడ్పీటీసీ నాగేశ్వర్ రావు, నాయకులతో కలిసి శివాజీ విగ్రహానికి పూలమాల వేశారు. ఆనంతరం జయంతి సందర్భంగా శివాజీ భవనం నుంచి అంబేద్కర్, వివేకానంద చౌక్ మీదుగా ర్యాలీ తీశారు. ఆరె సంఘం నాయకులతో కలిసి ఎమ్మెల్యే శివాజీ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ఆరె సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు జయరాం, రాష్ట్ర నాయకుడు సర్లె తిరుపతి. జిల్లా అధ్యక్షుడు భిక్కాజీ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షుడు తిరుపతి, సింగిల్ విండో చైర్మన్ అలీబిన్, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు కేశవ రావు, ఎంపీపీ మల్లి కార్జున్, వెంకన్న, ఆరె సంఘం నాయకులు అన్నారావు. గోపాల్, ప్రశాంత్, వినోద్, బాబాజీ. మండల అధ్యక్షుడు సంతోష్, నాయకులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 19 : మండలంలోని ఈస్‌గాంతో పాటు పలు గ్రామాల్లో సోమవారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈస్‌గాంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావు పాల్గొని ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ టీఎస్ నాయకులు శ్రీనివాస్‌రావు, ఎనగంటి భిక్షపతి, చంద్రశేఖర్, ఈస్‌గాం ఎంపీటీసీ అరికిళ్ల కుమార్, మాజీ ఉపసర్పంచ్ రాంటెంకి అర్జున్, ఆరెకుల పెద్దలు, నాయకులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

బెజ్జూర్, ఫిబ్రవరి 19 : మండల కేంద్రంలో ఆరెకుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎస్ఐ విక్రమ్. ఎంపీటీసీలు పర్వీన్ సుల్తానా, లంగారి శ్రీనివాస్‌తో కలిసి శివాజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆరెకుల మండలాధ్యక్షుడు బజాడి సత్యయ్య జెండాను ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ఏరియాలో శివాజీ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ గౌరవాధ్యక్షుడు డోకె వెంకన్న, రాష్ట్ర నాయకులు డుబ్బుల జనార్దన్, మండల యూత్ అధ్యక్షుడు డోకె మహేశ్, దండెర ఇస్తారి, బుజాడి శేఖర్, డోకె శ్రీనివాస్, డుబ్బుల గణపతి, మాన్కయ్య, కాటెల గుండయ్య, నాయకులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

వాంకిడి, ఫిబ్రవరి 19 : మండల కేంద్రంలో ఆరె సంఘం మండలాధ్యక్షుడు పెంటు జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ముండే విమలాబాయి, జడ్పీటీసీ అజయ్ కుమార్, పీఏఎంసీ చైర్మన్ జాబురే పేంటు, మాజీ సర్పంచ్ బండే తుకారాం, ఆరె సంఘం జిల్లా అధ్యక్షుడు బొట్టుపల్లి జైరాం, భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహుల్కర్, బీజేపీ నాయకులు, ఆరె కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

కౌటాల, ఫిబ్రవరి 19 : మండల కేంద్రంలోని ఆరె సంక్షేమ సంఘ భవనంలో నిర్వహించిన వేడుకల్లో మండలాధ్యక్షుడు ధనుర్కర్ వసంత్ రావు, మండలంలోని ఆరె సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చింతలమానేపల్లి, ఫిబ్రవరి 19 : మండల కేంద్రంతో పాటు బాలాజీ అనుకోడ, బాబాసార్, కర్జెల్లి, దిందా, గూడెం, గంగాపూర్, రణవెల్లి, కోర్సిని, డబ్బా, కోయపెల్లి గ్రామాల్లో ఆరె సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ డుబ్బుల నానయ్య, జడ్పీటీసీ శ్రీదేవి, ఆరె సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకయ్య, మండలాధ్యక్షుడు తోంబిరె శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు డుబ్బుల మహేశ్, ఆరె సంక్షేమ సంఘం పెద్దలు, నాయకులు, మహిళలు, యువకులు, ఆరె కులస్తులు పాల్గొన్నారు.

పెంచికల్‌పేట్, ఫిబ్రవరి19 : మండలంలోని దరోగపల్లిలో నాయకులతో కలిసి తాలూకా ఆరె సంక్షేమ సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు దేవాజీ, సంజీవ్, చంద్రమౌళి, శ్రీనివాస్, నాయకులు తిరుపతి, బండన్న, మహేశ్, హరీశ్, వెంకన్న, పోషన్న, నానాజీ, నగేశ్, మహేశ్, మధూకర్, అశోక్ పాల్గొన్నారు.

కెరమెరి, ఫిబ్రవరి 19 : మొఘల్ సామ్రాజ్యంపై పోరాటం చేసిన గొప్పవీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని ఎంపీపీ పెందోర్ మోతీరాం, జడ్పీటీసీ సెడ్మాకి దుర్పతాబాయి అన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు గిత్తే గణేశ్, కేంద్రే జగన్, రామకృష్ణ, గిత్తే తిరుపతి, బంటు, బాలాజీ పాల్గొన్నారు.

దహెగాం, ఫిబ్రవరి 19 : ఛత్రపతి శివాజీ మహారాజ్ బహుజన రాజ్యస్థాపకుడు అని ఆరె సంక్షేమ సంఘం నాయకులు అన్నారు. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో జయంతి వేడుకలను నిర్వహించారు. మండల కేంద్రంలో శోభాయాత్ర, ఆటపాటలు నిర్వహించారు. ఆరె సంక్షేమ సంఘ భవనం కోసం కేటాయించిన స్థలంలో జెండా ఎగరేశారు. అంగడి బజార్‌లోని శివాజీ విగ్రహం వద్దకు చేరుకొని, ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆరె సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడు తుమ్మిడ నారాయణ, ప్రధాన కార్యదర్శి బుడిపల్లి వెంకన్న, గ్రామ కమిటీ అధ్యక్షుడు చప్పిడ తిరుపతి, వైస్ ఎంపీపీ చౌదరి సురేశ్, ఎంపీటీసీ రాపర్తి జయలక్ష్మి, సింగిల్ విండో చైర్మన్ కోండ్ర తిరుపతిగౌడ్, వైస్ చైర్మన్ రాపర్తి ధనుంజయ్, ఆరె సంక్షేమ సంఘం నాయకులు అల్లం మల్లేశ్, పుల్లం నారాయణ, చప్పిడ బక్కయ్య, బుడిపల్లి ప్రకాశ్, చప్పిడ సంజీవ్, ఎల్కరి ప్రశాంత్, లగ్గాంలో చెమ్మకారి గంగన్న, ఇంగిలి రవి, మోరె బాపు, మోరె తిరుపతి, జునుగరి రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ ఎస్పీఎం కాలనీ, ఫిబ్రవరి 19: ఛత్రపతి శివాజీ మహారాజ్ 394వ జయంతిని కాగజ్‌నగర్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శివాజీ చౌక్ వద్ద భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో హిందూ ఉత్సవ సమితి ఆర్గనైజర్ లెక్కల మురళి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో భజరంగ్‌దళ్ కార్యకర్తలు, బీజేపీ నాయకులు, యువకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

బెజ్జూర్: శివాజీ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేస్తున్న నాయకులు

సిర్పూర్(టీ), ఫిబ్రవరి 19 : మండలకేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా, డౌనల్ ఏరియా, రైస్ మిల్ కాలనీలల్లో వేడుకలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని నవేగాం, హుడ్కులీ, పారిగాం గ్రామాలల్లో శివాజీ జయంతిని పురస్కరించుకొని కాషాయ జెండాను ఆవిష్కరించారు. మండలకేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో ఆరె సంఘం మండలాధ్యక్షుడు చన్కపురే శంకర్ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆరె సంఘం నాయకులు ఎల్ములే శంకర్, మోహన్, శ్యాంరావ్, రమేశ్, భగవాన్, చింతల సత్యనారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

రెబ్బెన, ఫిబ్రవరి 19: మండల కేంద్రంలో ఆరే సంక్షేమ సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రెబ్బెన జడ్పీటీసీ వేముర్ల సంతోష్, ఆరే సంక్షేమ సంఘం మండల ప్రధాన కార్యదర్శి కోలే శ్యాంరాశ్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు లావుడ్య రమేశ్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సంజీవ్, బ్లాక్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు దేవాజీ, నాయకులు పాల్గొన్నారు.

జైనూర్, ఫిబ్రవరి 19: మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో వంజారి సంఘం రాష్ట్ర నాయకుడు గోపీనాథ్ గిత్తె, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కనక యాదవ్‌రావ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఇంతియాజ్ లాలా, మెస్రం అంబాజీరావ్ పాల్గొన్నారు.


కెరమెరి: శివాజీ మహారాజ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ

దహెగాంలో శోభాయాత్ర నిర్వహిస్తున్న ఆరె కులస్థులు

రెబ్బెనలో..

పట్టుదలతో జీవితంలో ఏదైనా సాధించవచ్చు

క్రీడాకారులను సన్మానిస్తున్న ఎస్పీ సురేశ్‌కుమార్

ఆసిఫాబాద్, ఫిబ్రవరి19 : కృషి తపన, పట్టుదల ఉంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చని ఎస్పీ సురేశ్‌కుమార్ అన్నారు. మండలంలోని బూరుగుడకు చెందిన శంకుతల, దీప్తి, ఆనందరావు అథ్లెటిక్స్, యోగాలో ప్రతిభ కనబర్చడంతో వారిని సోమవారం తన కార్యాలయంలో సన్మానించి అభినందించారు. హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో ఈ నెల 10వ తేదీన నిర్వహించిన నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్‌లో శకుంతల 10 కిలో మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానంలో నిలిచింది. బెల్లంపల్లి ఆర్య వైశ్య భవనంలో ఈ నెల 4వ తేదీన జరిగిన నేషనల్ లెవెల్ యోగా చాంపియన్ షిప్‌లో దీప్తి రెండో స్థానంలో నిలువగా, ఆనంద్‌రావు మూడో స్థానంలో నిలిచారు. ఒకే కుటుంబంలో ముగ్గురు ప్రతిభ కనబర్చడం విశేషం. క్రీడలపై ఆసక్తి ఉంటే వయస్సుతో పని లేదని ఎస్పీ పేర్కొన్నారు.

బాధితులకు అండగా నిలువాలి

ఆసిఫాబాద్, ఫిబ్రవరి19 : పోలీస్‌లను ఆశ్రయించిన బాధితులకు అండగా నిలువాలని ఎస్పీ సురేశ్‌కుమార్ అన్నారు. ప్రజావాణి సందర్భంగా సోమవారం ఎస్పీ తన కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజావాణిలో బాధితుల నుంచి వచ్చిన ఫిర్యాదులపై ఆయా పోలీసు స్టేషన్ల అధికారులతో మాట్లాడుతూ స్టేషన్ పరిధిలోని ప్రతి అంశాన్ని చట్ట పరిధిలో పరిష్కరించడం, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. బాధితులకు కచ్చితంగా న్యాయం జరుగుతుందని భరోసా కల్పించారు. అలాగే చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తూ, శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై, మహిళా నేరాల పట్ల కఠినంగా వ్యవహరించాలని ఎస్పీ ఆదేశించారు.

అంతర్గత మార్కుల పరిశీలన

ప్రధానోపాధ్యాయులకు ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న పరిశీలన బృందం సభ్యులు

కాగజ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 19 : పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెట్రోల్ బంక్, ఎంజేపీటీ పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల అంతర్గత మార్కులను సోమవారం ప్రత్యేక బృందం పరిశీలించారు. నాలుగు ఫార్మెటివ్ అసెస్‌మెంట్ల మార్కులను పరిశీలించిన అనంతరం ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రాజం, ప్రిన్సిపాల్ మంగలకు ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో పరిశీల బృందం నాయకురాలు శ్రీలత, సభ్యులు సుధాకర్, ఉపాధ్యాయులు తిరుపతయ్య, ముకుందం పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

బీఆర్ఎస్ నాయకుడు అన్నపూర్ణ మురళీగౌడ్‌ను పరామర్శిస్తున్న ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి

రెబ్బెన, ఫిబ్రవరి 19: బీఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి స్పష్టం చేసారు. మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అన్నపూర్ణ మురళీగౌడ్‌కు ఇటీవల ఆపరేషన్ కాగా సోమవారం ఇంటికి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పారు. ముందుగా మండల కేంద్రంలో బాలాజీ రామ్‌దేవ్ స్వీట్, బేకరి షాప్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ జుమ్మిడి సౌందర్య, జడ్పీటీసీ వేముర్ల సంతోష్, పీఏసీఎస్ చైర్మన్ కార్నాథం సంజీవ్‌కుమార్, బీఆర్ఎస్ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి కుందారపు శంకరమ్మ, మహిళా మండలాధ్యక్షురాలు అన్నపూర్ణ, అరుణ, మాజీ సర్పంచ్ అహల్యాదేవి, నాయకులు బోమ్మినేని శ్రీధర్, అజయ్‌జైస్వాల్, వినోద్‌జైస్వాల్, దుర్గం భరద్వాజ్, పద్మ పాల్గొన్నారు.

సీహెచ్ రవికి పరామర్శ

చిలుకురి రవిని పరామర్శిస్తున్న అరిగెల నాగేశ్వర్‌రావు

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 19 : బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు చిలుకురి రవి ఆదివారం రోడ్డు ప్రమాదం గాయపడ్డాడు. కాగా, వైద్యుల సూచన మేరకు మంచిర్యాల దవాఖానకు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి అరిగెల నాగేశ్వర్‌రావు రవిని పమర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఆయన వెంట రాపర్తి శంకర్, ప్రసాద్, ముషీర్ ఉన్నారు.

వొకేషనల్ అధ్యాపకుల ఎన్నిక

కంటిపూడి రాంబాబు బీహెచ్ మోతీలాల్ నాయక్

కౌటాల, ఫిబ్రవరి 19 : తెలంగాణ రాష్ట్ర వృత్తి విద్యా జూనియర్ కళాశాలల కాంట్రాక్ట్ లెక్చరర్ల అసోసియేషన్‌లో జిల్లా అధ్యాపకులు ఎన్నికయ్యారు. వైస్ ప్రెసిడెంట్‌గా మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుడు కంటిపూడి రాంబాబు, వైస్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మరియు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి బీహెచ్ మోతీలాల్ నాయక్ ఎన్నికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర కమిటీ ప్రెసిడెంట్ కొలిపాక మధు సంఘం తరుపున ఎన్నిక పత్రాన్ని అందచేశారు. రాష్ట్రంలోని 411 మంది వొకేషనల్ లెక్చరర్ల సమస్యలు తీరే వరకు వీరు కమిటీలో పనిచేయనున్నట్లు వారు తెలిపారు..

నేడు రక్తదాన శిబిరం

కౌటాల, ఫిబ్రవరి 19: అనంత శ్రీ విభూషిత్ జగద్గురు రామానందాచార్య శ్రీ స్వామి నరేంద్రచార్య మహారాజ్ సంస్థాన్ వారి ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని మన్నెవార్ సేవా సంఘ భవనంలో రక్త దాన శిబిరం నిర్వహించనున్నట్లు సంస్థాన్ సభ్యులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని వారే కాకుండా ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని వారు కోరారు.

అర్జీల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 19: ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హేమంత్ బోర్కడే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు దీపక్ తివారీ, దాసరి వేణు, ఆర్డీవో సురేశ్‌తో కలిసి అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఉపాధి కల్పించాలని, భూమి పట్టా మార్పిడి చేయించాలని, ఇలా ఒక్కొక్కరు ఒక్కో సమస్యతో వచ్చి వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంబంధిత శాఖల సమన్వయంతో ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. జిల్లాలోని తహసీల్దార్లు ప్రజావాణి కార్యక్రమానికి హాజరై తమ పరిధిలోని దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి లోకేశ్వర్‌రావు, జడ్పీ సీఈవో అనిల్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ హేమంత్ సహదేవరావు

ఓటరు తుది జాబితా విడుదల

-రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 19: భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు తుది ఓటరు జాబితా రూపొందించి విడుదల చేయడం జరిగిందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర అదనపు ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, తహసీల్దార్లతో ఓటరు జాబితా, పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ, స్వీప్ ఓటింగ్ అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ కార్యక్రమం-2024లో భాగంగా ఫారం -6, 7, 8 ద్వారా అందిన దరఖాస్తులను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి పరిశీలించి, సమగ్ర విచారణ జరిపి, పరిష్కరించి ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసి తుది ఓటర్ల జాబితాను ప్రకటించడం జరిగిందని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రతి వారం సమావేశాలు నిర్వహించి వారి సలహాలు, సూచనలు పరిగణలోకి తీసుకొని, మృతి చెందిన వారి వివరాలు జాబితాను తొలగించేందుకు నోటీసులు జారీ చేసి విచారణ అనంతరం తొలగించడం జరిగిందన్నారు. 18 సంవత్సరాలల వయస్సు కలిగిన నూతన ఓటరు నమోదుకు దరఖాస్తులు స్వీకరించి పూర్తిగా పరిశీలించి జాబితాలో నమోదుకు చర్యలు తీసుకున్నామని, సర్వీస్ ఓటర్లపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటరు టర్న్ అవుట్ పెరిగే విధంగా విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఓటరు నమోదుకు జనవరి 1, 2024 ప్రామాణికంగా తీసుకొని 18 సం॥ల వయస్సు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటరు జాబితాలో చోటు కల్పిస్తూ జాబితా రూపొందించడం జరిగిందని, శాసనసభ సెగ్మెంట్ల వారీగా నూతనంగా నమోదు అయిన ఓటర్ల జాబితా వివరాలను మరోసారి ధృవీకరించుకోవాలని తెలిపారు. ఎన్నికల సంబంధిత అంశాలపై స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం అందించాలని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అర్హత గల ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. కలెక్టర్ హేమంత్ బోర్కడే మాట్లాడుతూ ఎస్.ఎస్.ఆర్-2024లో భాగంగా నూతన ఓటరు నమోదు, పేరు, చిరునామా మార్పులు, మరణించిన వారి వివరాలు తొలగింపుపై భారత ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి చర్యలు తీసుకొని సమగ్రమైన జాబితా రూపొందించడం జరిగిందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల కొరకు జిల్లాలో సెక్టార్ అధికారులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, పోలింగ్ నిర్వహణ కొరకు అధికారులు, సిబ్బంది వివరాలు సేకరించడం జరిగిందన్నారు. సహాయ పోలింగ్ కేంద్రాల ఏర్పాటుతో పాటు పోస్టల్ బ్యాలెట్ జారీ చేసే సిబ్బందికి తగు శిక్షణ ఇచ్చామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారీ, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, జిల్లా రెవెన్యూ అధికారి లోకేశ్వర్‌రావు, కాగజ్‌నగర్ ఆర్డీవో సురేశ్, తహసీల్దార్లు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

వాంకిడి,ఫిబ్రవరి 19: మండల కేంద్రంలోని ఇంద్రానగర్ కాలనీలో శ్రీ అభయాంజనేయ స్వామి శివ పంచాయతన విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం సోమవారం వైభవంగా ప్రారంభమైంది. శివకేశవ ఆలయ సమీపంలోని చిక్లీ నది నుంచి కళాశాలలో జలాన్ని సేకరించి శివకేశవ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం108 కలశాలు, విగ్రహాలతో భాజభజంత్రీల మధ్య శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాగశాల ప్రవేశం అగ్ని ప్రతిష్ఠ నవగ్రహమోహన్ హోమం నిర్వహించారు. కార్యక్రమంలో బ్రహ్మశ్రీ పెండ్యాల గౌతం శర్మ, బ్రహ్మశ్రీ సీతారాం శర్మ, ఇందారపు శంకర్ శర్మ వేద పండితులు మాజీ సర్పంచ్ తుకారాం, ఎస్ఐ సాగర్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

చింతలమానేపల్లి , ఫిబ్రవరి 19 మండలంలోని రవీంద్రనగర్-2 గ్రామంలో సీసీ రోడ్డు పనులను సోమవారం ఎంపీపీ డుబ్బుల నానయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎంజీఎన్ఆర్ఈజీఎస్ ద్వారా మంజూరైన నిధుల నుంచి గ్రామంలో మొత్తం 30 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసాద్, జడ్పీటీసీ శ్రీదేవి, కార్యదర్శి రమేశ్, ఏపీవో గోవర్ధన్ సింగ్, ఎంపీటీసీ మనోజిత్, మాజీ సర్పంచ్ సుశీల మండల్, నాయకులు వెంకయ్య, రాకేశ్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌కు సన్మానం

దహెగాం,ఫిబ్రవరి19: మండలంలోని గిరివెల్లి గ్రామానికి చెందిన రౌతు సాగర్ పోలీస్ కానిస్టేబుల్ శిక్షణకు వెళ్తుండగా సోమవారం గ్రామస్తులు సన్మానించారు. పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిగా గ్రామస్తులు పూలమాలలు, శాలువాలతో సన్మానించి అభినందించారు. సాగర్‌ను ఆదర్శంగా తీసుకొని గ్రామం నుంచి యువకులు మంచిగా చదువుకోని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామస్తులు రౌతు మధూకర్, బుజాడి వెంకన్న, దిలీప్, కారు అంజన్న, కారు వెంకన్న, కారు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

గోమాతకు అంతిమయాత్ర

బెజ్జూర్, ఫిబ్రవరి 19 : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండల కేంద్రానికి చెందిన ఎర్రోజు సత్య నారాయణ శాస్త్రి సోమవారం తన గోమాతకు అంతిమ యాత్ర ఘనంగా నిర్వహించారు. ఎంతో ప్రేమతో పెంచుకున్న ఆవు ఆదివారం రాత్రి బెజ్జూర్ గ్రామ శివారులో అనారోగ్యంతో మృతి చెందడంతో బోరున విలపించాడు. సోమవారం ఉదయం డప్పు చప్పుళ్ల నడుమ కళేబరాన్ని ఎడ్లబండిలో ఊరేగింపుగా తీసుకెళ్లి గ్రామ శివారులో ఖననం చేశారు. హిందువులంతా పూజించే గోమాతకు అంతిమ సంస్కారాలు నిర్వహించడంపై సత్యనారాయణ శాస్త్రిని గ్రామస్తులు ప్రశంసించారు.